మా ఊళ్ళో బడిని ఏర్పాటు చేస్తాను.  నీటి చుక్క ఎరగని మా వూరు పంట పొలాన్ని సస్యశ్యామలం చేయడానికి  బావులు తవ్విస్తాను.  ఊరికి కరెంటు, ఆసుపత్రి.  సస్యశ్యామలం చేయడానికి బావులు తవ్విస్తాను.   శివుడికో దేవాలయాన్ని కట్టిస్తాను రోడ్డు పక్కన దయనీయంగా కూర్చుని కాలకృత్యాలు తీర్చుకునే మా వూరిఆడపడుచుల కోసం లెట్రిన్ల కట్టిస్తాను వయసు తమలో ఏ మార్పు తెచ్చిందో తెల్సుకున్నా గుండెల మీద  గుడ్డకు కూడా నోచుకోని నాలాంటి ఆడపిల్లలకు ఉచితంగా దుస్తులు అందజేసే సౌకర్యం కలుగచేస్తాను”  ఊపిరి పీల్చుకోడానికి ఆగిన నిశాంతవైపు ఆశ్చర్యంగా చూశాడు దేశముఖ్.

“నీకు కావల్సింది నీ వూరు బాగుపడడం.  ఆ సంగతి నా కొదిలేయ్.  మన గేమ్ గడుపు ఆరు నెలలు.  ఈ ఆరు నెలల కాలంలో నీవూరు స్వరూపాన్ని నేను మార్చేస్తాను.  సరేనా?”

“మీరు చెప్తున్నది  నిజమేనా........” నమ్మలేనట్లుగా అడిగింది నిశాంత.

“హండ్రెడ్ పర్సెంట్ ట్రూ. బట్........సిద్ధార్థ పతనం పర్సంటేజ్‌ని బట్టి నీ వూరు ప్రోగ్రేస్ ఆధారపడి వుంటుంది” ఆయనలో బిజినెస్‌మేన్ ప్రవేశించాడు.

“నేను సిద్ధార్థను నాశనం చేస్తాను. అంటే నా ప్రేమలోపడి అతను గిలగిలా అయిపోయేట్టు చేస్తాను” నవ్వుతూ అంది నిశాంత.

“దట్స్ గుడ్.......అయితే నాతో రా.........సిద్ధార్థను చూపిస్తాను” నాప్‌కిన్స్‌తో చేతులు తుడుచుకుంటూ అన్నాడాయన.

*    *    *    *    *    *    *    *    *    *    *    *    *

ముస్సోరి.......

అర్థరాత్రి రెండు గంటలు.......

యంగ్ ప్యాలెస్‌లోని బెడ్‌రూమ్‌లో సిద్ధార్థ నిద్రపడ్డక దొర్లుతున్నాడు.  జుత్తు పీక్కుంటున్నాడు. చేతిలోని పుస్తకాన్ని తీసుకుని టీవీకేసి కొట్టాడు.  ఆటీవీ భళ్ళున బద్దలైపోయింది.  టీవీలోంచి వచ్చిన పొగలకు ఉక్కిరిబిక్కిరవుతున్నాడు సిద్ధార్థ.

సిక్స్‌టీన్ ఎం. ఎం. తెరమీద కనిపిస్తున్న సిద్ధార్థను ఆశ్చర్యంగా చూస్తోంది నిశాంత. తండ్రులు తమ కొడుకుల్ని జైల్లో వుంచుతూ పెంచుతారా?

“దిసీజ్ సిద్ధార్థ ఫస్ట్ ఫేజ్.  అంటే వంటరితనానికి బలైపోయిన సిద్ధార్థ ఎలా వుక్కిరిబిక్కిరిరౌతున్నాడో చూశావా?” మసక వెల్తురులో కనిపిస్తున్న నిశాంత ముఖంలోకి చూస్తూ అన్నాడు దేశ్‌ముఖ్.

తెర మీద రెండో సీన్ ప్రత్యక్ష మైంది

గార్డెన్లో నడుస్తున్నాడు సిద్ధార్థ తనలో తను గొణుక్కుంటున్నాడు.  చేతికందిన రాయిని

చూస్తున్నాడు.

"ఇది సిద్ధార్థ రెండో ఫేజ్."

"అతనికెవరూ ఫ్రెండ్స్‌లేరా......ఎవరూ అతనితో మాట్లాడరా?" ప్రశ్నించింది ఆమె

"లేరు....... అతనితో మాట్లాడేవాళ్ళున్నా, అతని మనసు తెలుసుకున్నవాళ్ళు లేరు" జవాబిచ్చాడాయన.

యంగ్ ప్యాలెస్‌లోని అణువణువునూ చూపించాడు ఫిల్మ్ ద్వారా ఆయన.

సిద్ధార్థ లెక్చర్స్, ట్రైనింగ్, టైమింగ్ సిస్టమ్స్, సిద్ధార్థను డైనింగ్‌హాల్లో చూసి విస్తుపోయింది అమె.

పొడవాటి బ్రిటిష్ కాలంనాటి పెద్ద డైనింగ్ టేబుల్ ముందు ఒక్కడు సిద్ధార్థ నాలుగు వైపులా వినయంగా నిల్చున్న డైనింగ్ స్టాఫ్.

అంత అపురూపంగా, అంత సుకుమారంగా, అంత కట్టుదిట్టంగా బిలియనీరైన వ్యాపారవేత్త మహంత తన సామ్రాజ్యానికి వారసునిగా చేయడానికి సిద్ధార్థను పెంచుతున్నాడన్న వాస్తవమే విచిత్రంగా వుంది నిశాంతకు.

ఆయన మాటల ద్వారా చెప్పింది అవాస్తం అనుకున్నా, వీడియో క్యాసెట్‌ను చూశాక నమ్మక తప్పింది కాదు.

"ప్రపంచంలో ఏడు వింతలున్నాయని తెలుసు. ఎనిమిదో వింత సిద్దార్థ" నవ్వుతూ అందామె.

"నిశాంతా.......డోంట్ అండర్  ఎస్టిమేట్ సిద్ధార్థ. వంటరితనం అతన్ని పెసిమిస్ట్‌గా తయారుచేసి వుండొచ్చు. కానీ హీ ఈజ్  జీనియస్."

"జెర్మన్ జైలులాంటి ఆ బిల్డింగ్‌లోని నేనెలా ప్రవేశించడం?"

ప్రొజెక్టర్ ఆఫ్ చేసి నిలబడ్డాడాయన.

"అప్పుడే భయపడుతున్నావ్......కదూ?" డ్రాయింగ్ రూమ్‌లో కొస్తూ అన్నాడాయన

"లేదు మనిషికి మొదటి శత్రువు భయం అని నాకు తెలుసు. మీ ద్వారానే తెల్సుకున్నాను."

అంచెలంచెలుగా నిశాంత ఎదుగుదలను ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నాడాయన. నిశాంత సాధిస్తున్న మానసిక పరిపక్వత ఆయనకి సంతృప్తినిస్తోంది.

*     *     *     *     *     *     *     *     *     *     *

జుహూ బీచ్ ఒడ్డున నడుస్తున్న ఇద్దరిలో ఒకరు దేశ్‌ముఖ్, రెండో వ్యక్తి నిశాంత.

సూర్యుడు అస్తమించడానికి ఇంకో గంట టైముంది.

చెప్పడం ప్రారంభించాడాయన

"ప్రతి గేమ్‌కీ కొన్ని రూల్స్ రెగ్యులేషన్స్ వున్నట్టే, ఈ గేమ్‌కి కూడా ఖచ్చితమైన నిబంధనలున్నాయి. ఈ గేమ్ స్టార్ట్ అయిన తర్వాత ఆరు నెలల వరకూ మనిద్దరం కల్సుకోం. రాను రానూ ఈగేమ్ డెడ్‌లీ డేంజరస్ గేమ్‌గా మారే అవకాశం కూడా వుంది. చావుని ఎదుర్కొనే ధైర్యమే కాదు, చావు నుంచి తప్పించుకునే తెలివితేటలు, సమయస్ఫూర్తి వుండాలి."

"ఇంకా?"

"ఈగేమ్‌లో ఎత్తులూ, పైఎత్తులూ నువ్వేప్లాన్ చేసుకోవాలి........నువ్వెవరో, ఏమిటో ప్రపంచానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియకూడదు. ఒక మనిషి బయటపడడానికి అతని ఫీలింగ్స్ దోహదం చేస్తాయి. నువ్వెప్పుడు నీ ఫీలింగ్స్‌ను బయటపెట్టకూ నువ్వు ఎప్పుడెప్పుడు ఏం చేయాలో నీ ఫీలింగ్స్‌ను బయటపెట్టకూడదు నువ్వు ఎప్పుడెప్పుడు ఏం చేయాలో ఎప్పటికప్పుడు నా గైడ్‌లైన్స్ నీకందుతూనే వుంటాయి. నీకు తెలియకుండానే నీ ప్రోగ్రస్ నాకు తెలుస్తూ వుంటుంది నువ్వు ప్రమాదంలో చిక్కుకున్నప్పుడు మాత్రమే నా మనుషులు ద్వారా నిన్ను రక్షిస్తాను అయినా మహంత క్రిమినల్. అతను నిన్ను గుర్తించినవాడు నీ ప్రాణాలు తియ్యడానిక్కూడా వెనుకాడడు. బీ కేర్‌ఫుల్."

బీచ్‌నుమెల్లగా, సన్నగా చీకటి తెరలు ఆక్రమించుకుంటున్నాయి ఎవరో స్విచ్ నొక్కుతున్నట్టుగా వరసగా దీపాలు వెలుగుతున్నాయి. నియాన్ లైట్ల పసుపు వెలుగులో సముద్రం పసుపు పరదాలా వుంది.

ఇసకలోంచి నడుస్తూ వడ్డుకొచ్చాడాయన.

"నేనెప్పుడు ముస్సోరి వెళ్ళాలి?" అడిగింది నిశాంత.

"రేపు ఉదయం 5-40 నిమిషాలకు" ఖచ్చితంగా టైమ్‌ని నొక్కిచెప్తూ అన్నాడు దేశ్‌ముఖ్.

డ్రైవర్ వ్యాను స్టార్టు చేశాడు అదే సమయంలో దేశ్‌ముఖ్ దృష్టి పరుగు పరుగున బీచ్‌లోంచి రోడ్డుమీద కొస్తున్న వ్యక్తి మీద పడింది. బీచ్‌లో తను నిశాంతతో మాట్లాడుతున్న సమయంలో ఆ వ్యక్తి కిలోమీటరు దూరంలో అనుమానాస్పదంగా సంచరించడం గుర్తుకొచ్చింది. బ్లూ కలర్ జీన్స్ ఫ్యాంటు, షర్టు, భుజానికి వేలాడుతున్న బ్యాగు, ఆ బ్యాగులో ఎత్తుగా ఏదో వస్తువు.

దేశ్‌ముఖ్ బ్రెయిన్ వర్క్ చెయ్యడం ప్రారంభించింది. బీచ్‌లోంచి బయటికొచ్చిన ఆ వ్యక్తి పార్కింగ్ ప్లేస్ వైపు నడిచి వెళ్ళి హీరో హోండాని స్టార్టు చేశాడు- ఇస్కాన్ కృష్ణదేవాలయం వైపు హీరో హోండాని తిప్పాడు.

దేశ్‌ముఖ్ తలతిప్పి వెనక్కి చూశాడు. పర్సనల్ సెక్యూరిటీ స్టాఫ్ జీపెక్కుతున్నారు. అతని చూపును అర్థం చేసుకున్న సెక్యూరిటీ చీఫ్ జీపుదిగి ముందుకొచ్చాడు.

ఆదేశించాడాయన.

ఆయనకి సెల్యూట్ చేసి పరుగు వెనక్కొచ్చి జీపెక్కాడు సెక్యూరిటీ చీఫ్.

హీరో హోండాని వెంటాడుతూ జీపు ముందుకు పరుగుదీసింది.

"పోనియ్" వెళుతున్న జీపు వైపు చూస్తూ సంతృప్తిగా చెప్పాడు దేశ్‌ముఖ్.

దేశ్‌ముఖ్ వ్యాను హోటల్ తాజ్ ఇంటర్ కాంటినెంటల్ మార్గం పట్టింది.

*    *    *    *    *    *    *    *    *    *    *    *

పర్సనల్ సెక్యూరిటీ చీఫ్ చేతిలోని హేండ్‌బ్యాగ్‌తో హోటల్ సూట్‌లోనికొచ్చి ఆ బ్యాగ్‌ని దేశ్‌ముఖ్‌కి వినయంగా అందజేసి నిలబడ్డాడు.

"మన దెబ్బ రుచి చూపిస్తేనే ఈ హేండ్‌బ్యాగ్ మన చేతికందలేదు. ఒక్క దెబ్బకే స్పృహ తప్పిపోయాడు పూర్‌ఫెలో. ఇస్కాన్ కృష్ణటెంపుల్ వరండా మీద పడుకోబెట్టి వచ్చేశాం సార్" చెప్పాడు సెక్యూరిటీ చీఫ్.

"డోంట్ డుప్లైట్ దట్....... ఆ కుర్రాడి ప్రాణాలకు ప్రమాదం లేదు కదా? నేను చెప్పకుండా ఎవర్నీ చంపొద్దు గో........అవసరమైతే అతన్ని హాస్పిటల్లో చేర్పించండి" సెక్యూరిటీ చీఫ్ వెళ్ళిపోయాడు.

ఈ ఉదంతాన్ని ఆసక్తిగా గమనిస్తోంది నిశాంత.

జుహూ బీచ్ దగ్గర ఆ బ్యాగీ ఫ్యాంటు కుర్రాడిని దేశ్‌ముఖ్ మనుషులు ఎందుకు వెంటాడారో, ఆ బ్యాగ్ నెందుకు తెచ్చారో ఏమీ అర్థం కావడంలేదు నిశాంతకు.

దేశ్‌ముఖ్ తన చేతిలో వున్న బ్యాగులోంచి ఓ వస్తువును తీశాడు .

ఆ బ్యాగులో ఏముందో అతను కరెక్టుగ వూహించాడు......కెమెరావిత్ జూమ్ లెన్స్.

కెమెరా బ్యాక్ షట్టర్‌ని ఓపెన్ చేశాడాయన. రీలుని పైకి తీసిచూశాడు.

అప్పటికే అది పనికిరాకుండా అయిపోయింది.

"మహంతా! యూ ఆర్ జీనియస్.......అప్పుడే నీ పని నువ్వు ప్రారంభించావన్న మాటా" ఆ రీల్‌ని డస్ట్‌బిన్‌లో పడేస్తూ అన్నాడాయన.

"మహంతా పని ప్రారంభించడం ఏమిటి?" అనుమానంగా అడిగింది నిశాంత.

జవాబు చెప్పలేదతను.

నడుచుకుంటూ ముందుకెళ్ళి బెడ్‌మీదున్న సూట్‌కేసుని అందుకుని ఓపెన్ చేసి అందులోంచి కొన్ని కాగితాల్ని తీశాడు. ఆ పేపర్స్ లైట్ బ్రౌన్ కలర్లో వున్నాయి.

"రేపు ఆదివారం కదూ......సిద్ధార్థ పంజరంలోంచి బయటికొచ్చే ఫస్ట్ డే అతని సన్‌డే ప్రోగ్రామ్‌కి సంబంధించిన షెడ్యూల్ ఆ పేపర్స్‌లో ఉంది చూడు సరిగ్గా పది గంటలకు యంగ్ స్టాటెస్‌లోంచి అతను బయటికొస్తాడు" ఆ పేపర్లను నిశాంత చేతికిస్తూ అన్నాడు దేశ్‌ముఖ్

అతని సన్‌డే ప్రోగ్రామ్ షెడ్యూల్ ఎలా సంపాదించాడు దేశ్‌ముఖ్

ఎక్కడి ముస్సోరి......ఎక్కడ బొంబాయి........మహా మాంత్రికుడ్ని చూసినట్టుగా చూసిందామె అతని వైపు.

"సరిగ్గా అయిదు యాభై నిమిషాలకు నిన్ను నాపి.ఎ. సుభాష్ చంద్ర ఎయిర్‌పోర్ట్‌లో వదిలిపెడతాడు గుడ్‌నైట్" గోడగడియారం వైపు చూస్తూ అన్నాడాయన.

సరిగ్గా తొమ్మిది గంటలు........నిశాంత ఆయన సూట్లోంచి బయటికొచ్చి తన సూట్లోకి వెళ్ళిపోయింది.

*   *   *   *   *   *   *   *   *   *   *   *

అర్థరాత్రి కావడానికి ఇంకా అయిదు నిమిషాల సమయం వుంది.  నిశాంతకు నిద్రపట్టడం లేదు.

రేపట్నుంచీ తను నిశాంత కాదు- దేశ్‌ముఖ్ చేతిలోని మానవ ఆయుధ్ధం!

పల్లె దాటి కడపలాంటి పట్టణాన్ని కూడా చూస్తానని అనుకోని ఆమె ప్రపంచాన్ని శాసిస్తున్న ఒక ఆయుధం వ్యాపారి కొడుకును ట్రాప్ చేయడానికి వెళ్ళడం-

ఈజ్ ఇట్- టైమ్- లక్........ఆర్  ఫాట్యూన్!

ఇద్దరు మహా వ్యాపారవేత్తలు ఆడుకున్న చదరంగంలో నిశాంత పాత్ర ఏమిటి?

ఈ గేమ్‌లో తను సక్సెక్ కాగలదా?

మిలియన్స్ వారసుడైన సిద్ధార్థను తను చూడగలదా? మాట్లాడగలదా?

తను దేశ్‌ముఖ్ ఎదుట చేసిన ఛాలెంజ్ నీరుగారిపోతే.........?

తన భవిష్యత్తు ఉల్కలా నేలజారిపోతే ........నో.......నో.....నెవర్.........

ఆమె మెదడునిండా రక రకాలుగా ఆలోచనలు........

'ఒక్క పిరికి ఆలోచన ఆనంత ఆగాధాల్లోకి తోసేస్తుంది' ఎక్కడో చదివిన మాట గుర్తుకొచ్చింది నిశాంతకు.

లేదు.........తను పిరికిది కాదు.

"రేపట్నించి ఒక కొత్త నిశాంతను యీ ప్రపంచం చూస్తుంది" అపారమైన ఆత్మవిశ్వాసంతో అనుకుందామె.

సరిగ్గా నాలుగు గంటలకు అలారమ్‌ను ఎడ్జస్టు చేసి బెడ్ వైపు నడిచిందామె.

అప్పుడు సమయం-

సరిగ్గా పన్నెండు పది నిమిషాలైంది.

*   *   *   *   *   *   *   *   *      *   *

న్యూయార్క్ నుంచి హేంబర్గ్ వెళుతున్న డి.సి. 8 ఫ్లయిట్‌లో పర్సనల్ కాబిన్‌లో

అతని కెదురుగా స్టార్ టీవీ బిజినెస్‌ఛానల్ రోపోర్టర్ జేమ్స్ వాల్టర్ కూర్చున్నాడు. అతని చేతిలో పోర్టబుల్ టేప్‌రికార్డర్ వుంది.

"కొత్తగా మీరు కార్పెట్ల బిజినెస్ దిగుతున్నారని తెలిసింది ఫేమస్ వెపన్స్ డీలర్...... కార్పెట్ల బిజినెస్‌లోకి దిగడం బిజినెస్ వర్గాల్లో సెన్సేషనల్ న్యూస్. కాదంటారా?" ప్రశ్నించాడు ఆ రిపోర్టర్.

నవ్వాడు మహంత.

"ఇట్స్‌నాట్ అర్డినరీ కార్పెట్స్ బిజినెస్ మైడియర్ ఫ్రెండ్! మీకు తెలుసు......ఇరాన్ కార్పెట్ బిజినెస్ కార్పెట్స్ వరల్డ్ ఫేమస్ అని" నవ్వుతూ చెప్పాడు మహంత.

ఆ కార్పెట్స్ బిజినెస్ పేరుతో మరెన్నో వేలకోట్ల ఆయుధాల వ్యాపారం మహంత చేయబోతున్నాడని ఆ రిపోర్టర్ తేలిగ్గానే వూహించగలిగాడు.

రిపోర్టర్ అడుగుతున్న ప్రశ్నలకు జవాబులిస్తున్నాడు మహంత.

డి.సి.8 ఫ్లయిట్ చీకటి అకాశంలో బాణంలా దూసుకుపోతోంది.

సరిగ్గా-

ఆ సమయంలో అతనికి గుర్తుకొచ్చాడు సిద్ధార్థ.

మొట్టమొదటిసారిగా అతను ఆదివారంనాడు యంగ్ ప్యాలెస్‌లోంచి

బయటికొస్తున్న విషయం గుర్తుకొచ్చింది.  అతని ప్రోగ్రామ్‌కు ముందుగా తను ఇష్యూ చేసిన మెసేజ్ గుర్తుకొచ్చింది.

ఒకే ఒకక్షణం ఆలోచించాడు మహంత.

సేటిలైట్ టెలిఫోన్‌ను అందుకున్నాడు.  నెంబర్ డయల్ చేశాడు.  ముస్సోరీలోని అనంతమూర్తి లైన్లోకి రావడానికి ఎక్కువ సమయం పట్టలేదు.

"ఎస్ మిస్టర్ చీఫ్! మీ ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారమే ఫాలో అవుతున్నాం.  రేపుదయం సరిగ్గా పదిగంటలకు నిర్ణయించిన ప్రోగ్రామ్ ప్రకారమ సిదార్థ మొదటి సిటీలోని ఇంపార్టెంట్ ప్రదేశాల్ని చూస్తారు.  ఆ తర్వాత........" ప్రోగ్రామ్ చెప్పుపోతున్నాడు అనంతమూర్తి

"ఏ ఏ ప్రాంతాల్ని చూపించడానికి నిర్ణయించారు?" గంభీరంగా అడిగాడు మహంత.

"యమునా బ్రిడ్జి, కెమ్టీఫాల్స్, నాగతిబ్బ, సుకందదేవి టెంపుల్" చెప్పాడు అనంతమూర్తి.

"నో మిస్టర్ అనంతమూర్తీ! ముస్సోరీ నుంచి డెహ్రాడూన్‌వెళ్ళేరోడ్డులో భట్టాఫాల్స్‌కు తీసుకెళ్ళండి.  భట్టాఫాల్స్ ఏరియాలో రేపు విలేజ్ గాడెన్ ఫంక్షన్ జరుగుతుంది అవునా?"

"అవున్సార్!"

"సిద్ధార్థకు ఎక్కువమంది జనాన్ని చూడటానికి, పరిశీలించటానికి అవకాశం ఏర్పడుతుంది."

"ఎస్ మిస్టర్ చీఫ్......"

"ఆ ప్రాంత్రంలో మూడు గెస్ట్‌హౌస్‌లు వున్నాయి. ఒకటి మున్సిపల్ గెస్ట్‌హౌస్! రెండు టూరిజన్ డిపార్టుమెంటు గెస్ట్‌హౌస్‌లు."